www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 28 డిసెంబర్ 2022
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



నేడు చంద్రబాబు రాక..!

మూడ్రోజులు జిల్లాలో పర్యటన



చంద్రబాబునాయుడు, టిడిపి అధినేత

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నేడు జిల్లాకు రానున్నారు. " ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి " కార్యక్రమంలో భాగంగా కందుకూరు, కావలి, కోవూరు నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. నేటి మధ్యాహ్నం 3 గంటలకు శింగరాయకొండ వద్ద ఆయన జిల్లాలోకి వస్తారు. అక్కడ నుంచి కందుకూరు నియోజకవర్గంలో పర్యటిస్తారు. రాత్రికి కందుకూరులో బస చేస్తారు. 29న కావలి నియోజకవర్గంలో పర్యటిస్తారు. రాత్రికి కావలిలో బసచేస్తారు. 30వతేదీ కోవూరు నియోజకవర్గంలో పర్యటన ఉంటుంది. రాత్రికి రాజుపాళెంలో బసచేస్తారు. ఈ పర్యటన విజయవంతం చేయడానికి టిడిపి నేతలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ తర్వాత మరో రెండుసార్లు చంద్రబాబు జిల్లాలో పర్యటిస్తారని ఆపార్టీ నేతలు చెబుతున్నారు.

సారథులతో ఎంఎల్ఎలకు తలనొప్పి..!

సచివాలయానికి ముగ్గురు నియామకం - జిల్లాలో 2,307 మందికి అవకాశం

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయాలు, గ్రామ వలంటీర్ల వ్యవస్థను మరింత పటిష్ట పరచడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ప్రతి సచివాలయ పరిధిలో ముగ్గురు ఇన్‌ఛార్జ్‌లు (పార్టీ గృహ సారథులు) లను నియమించడానికి ఏర్పాట్లు సాగుతున్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వర్తవ్యేకించడం, పార్టీకి బలమైన ఓటర్లు తయారుచేయడం, నేతలకు సంబంధం లేకుండా నేరుగా ప్రజలతో సంబంధాలు పెట్టుకొని, అంతా తామై నడిపే వ్యక్తులను నియమిస్తున్నారు. ప్రభుత్వానికి సంబంధం లేకుండా నేరుగా ఎంఎల్ఎలు, పార్టీ నేతలు ఈ నిర్ణయం తీసుకుంటున్నారు. ఇప్పటికే వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు తమ సొంత వ్యక్తులుగా భావిస్తున్న వైసిపి స్థానిక నేతలు, ఇప్పుడు సారథుల ఎంపికలోనూ కీలకం మారారు. తమ వ్యక్తులకు ఇవ్వాలంటే, తమ వ్యక్తులకు ఇవ్వాలంటూ ఒత్తిడి తెస్తున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థను తమకు అనుకూలంగా మార్చుకోవడానికి ప్రభుత్వం కొత్త వ్యవస్థలను సృష్టిస్తోంది. వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులపై పెత్తనం చేయడానికి పార్టీ గృహ సారథులు, కన్వీనర్లు నియమిస్తున్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. పాలన అంతా వీరి ఆధ్వర్యంలో నిర్వహించి, ప్రజలను వలంటీర్లు, సచివాలయ సిబ్బందికి అనుకూలంగా మలచుకునే వ్యవస్థ తయారు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షలు నిర్వహించి సచివాలయ ఉద్యోగులను నియమించారు. ఉమ్మడి జిల్లాలో 950 గ్రామ సచివాలయాల పరిధిలో సుమారు 10 వేల మంది నియమించారు. ప్రతి సచివాలయానికి 13 మంది సిబ్బందిని ఎంపిక చేశారు. వీరితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి వంద కుటుంబాలకు ఒక వలంటీరు, పట్టణ ప్రాంతాల్లో 50 కుటుంబాలకు వలంటీరు చొప్పున సుమారు 18 వేల మంది నియమించారు. వలంటీర్లకు నెలకు గౌరవ వేతనం రూ.5 వేలు చొప్పున ఇవ్వగ, సచివాలయ ఉద్యోగులకు తొలుత రూ.15 వేలు జీతం ఇచ్చారు. తరువాత జీతాలు పెంచి ప్రొబేషన్ ప్రకటించారు. సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగుల స్థిరపడ్డారు. తమకు ఉద్యోగం ఇచ్చి, జీతం పెంచడంతో ఎక్కువ మంది సిబ్బంది అధికారపార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. స్థానిక నేతల సిఫార్సులతో ఎంపికైన వీరిని నియమించారు. ప్రస్తుతం ప్రతి గ్రామంలో సచివాలయ సిబ్బంది 13 మంది వలంటీర్లు వార్డ్ 20 నుంచి 30 మంది దాదాపు 50 మంది పనిచేస్తున్నారు. ప్రతి నెల ఒకటో తేదీ జీతాలు పింఛను అందజేస్తున్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడానికి నేరుగా వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పనిచేస్తున్నారు. ప్రతి ఇంటితో మంచి పరిచయాలు

ఏర్పాటు చేసుకున్నారు. స్థానిక అధికారపార్టీ నేతలకు ఎలాంటి ప్రమేయము లేకుండా నేరుగా సచివాలయ వ్యవస్థ రంగంలో దిగింది. ఎంఎల్ఏల ప్రమేయం పెద్దగా కనిపించడం లేదు. వచ్చే ఏడాది ఎన్నికలు రానుండడంతో ప్రభు త్వం సచివాలయాలపైనే దృష్టి పెట్టింది. వీరి ద్వారానే ఓట్లుసాధించొచ్చని అధికారపార్టీ నేతలు భావిస్తున్నారు.

సారథుల ఎంపికలో తలనొప్పి..

2024 ఎన్నికల్లో లబ్ధిపొందడానికి గ్రామ, సచివాయల పరిధిలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల నియమానికి వైసిపి కసరత్తు చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సచివాలయ వ్యవస్థను మరింత బలపరిచి, వచ్చే ఎన్నికల్లో లబ్ధిపొందడానికి అధికారపార్టీ పెద్దలు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 769 సచివాలయాలున్నాయి. అందులో 8వేల మంది సిబ్బంది పనిచేస్తున్నారు. వీరు కాకుండా వలంటీర్ల వ్యవస్థ బలంగా ఉంది. సుమారు 18 వేల మంది వరకు ఉన్నారు. వీరందరిని సమన్వయ పరచడానికి ప్రతి సచివాలయానికి ముగ్గురు ఇన్‌ఛార్జ్‌లను (కన్వీనర్ల) నియమించడానికి సన్నాహాలు తెలుస్తోంది. ప్రతి ఇంటికి పార్టీ గృహసారధుల పేరుతో నియామకాలు చేస్తున్నారు. వీరంతా పార్టీకి అనుకూలంగా ఉంటారు. వ్యాపితంగా సుమారు 2,307 మంది నియమించనున్నారు. ప్రస్తుతం చాపకింద నీరులా పనులు సాగుతున్నాయి. ఈ సిబ్బంది వద్ద పనిచేయించడం, ఓటర్ల స్థితి గతులు, ప్రభుత్వ ఇచ్చే పథకాలతోపాటు, ఎన్నికల్లో పార్టీ వద్ద తాయిలాలు వీరు నుంచే చేయించాలే ఒక వ్యవస్థను సిద్ధం చేస్తున్నట్లు ఆపార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడ అధికారులతో పెద్దగా పనిలేకుండా నేరుగా రాష్ట్ర రాజధాని కేంద్రంగానే ఈ వ్యవస్థను మానిటరింగ్ చేసేలా చూడనున్నారు. వీరు రిపోర్ట్ రాష్ట్ర కేంద్రానికి చేరేలా చూస్తున్నారు. అందుకు సంబంధించి జీతాలు, విధి విధానాలు తయారు చేస్తున్నారు. ఇప్పటికే సచివాలయానికి ముగ్గురు నియామకం జరుగుతుందని తెలియడంతో అధికారపార్టీ నేతలు సిఫార్సులు సిద్ధం చేస్తున్నారు. అధికారపార్టీ కార్యకర్తలు ఉండేలా చూస్తున్నట్లు తెలుస్తోంది. రానున్న ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. తమ పార్టీ నేతలను పెట్టుకోవాలని, తమ పార్టీ నేతలను పెట్టుకోవాలని ఎంఎల్ఎలపై ఒత్తిడి తెస్తున్నారు. ఇప్పటికే వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు వైసిపి నేతల కనుసన్నల్లో పనిచేస్తున్నారు. కొత్తగా నియమిస్తున్న వారు వీరందరినీ చేతిలో పెట్టుకోవాలని చూస్తున్నారు. ప్రభుత్వ అధికారులకు ఎలాంటి ప్రమేయం లేకుండా ఈ ప్రక్రియ సాగుతోంది.

ప్రజల సంక్షేమమే ముఖ్యం

జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి నవరత్నాలు -ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమాన్ని బటన్ నొక్కి ప్రారంభించారు. వర్చువల్ పద్ధతిలో జరిగిన ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ తిక్కన ప్రాంగణం నుంచి జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు తో కలసి పాల్గొన్నారు. లబ్ధిదారులకు 16. 73 కోట్ల రూపాయల విలువచేసే నవరత్న పథకాల మెగా బ్యాంక్ చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. జెడ్‌పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి కుల మత వర్గ పార్టీలకతీతంగా అందరికీ అందజేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు మాట్లాడుతూ అర్హులై ఉండి పొరపాటున ఏ కారణం చేతనైనా లబ్ధి పొందని వారికి రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పిస్తూ కొత్తగా జిల్లాలో 12,332 పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. బొందిలి కార్పోరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, డి ఆర్ డి ఏ పిడి సాంబశివరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు, డిటిసి బి చందర్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, డీఈవో సుబ్బారావు, జిల్లా ఎస్‌సి సంక్షేమ సాధికారత అధికారి వెంకటయ్య, చేనేత జౌళి శాఖ ఏడి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న దృశ్యం

నేటి నుంచి పుస్తక ప్రదర్శన

ప్రజాశక్తి -నెల్లూరు : నెల్లూరు నగరంలోని పూలే బొమ్మ వద్ద నున్న ప్రజాశక్తి బుక్ హౌస్‌లో నూతన సంవత్సరం , సంక్రాంతిని పురస్కరించుకుని నేటి నుంచి జనవరి 13వ తేదీ వరకు పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ప్రజాశక్తి బుక్ హౌస్ మేనేజర్ కె కోటేశ్వరరావు, ఇన్‌ఛార్జి కె. అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రదర్శనలో విజ్ఞాన దాయక సైన్సు, నవలలు, దళిత సాహిత్యం, పిల్లల డ్రాయింగ్స్, కలరింగ్, ఎక్స్‌పెరిమెంట్స్, పజిల్స్, పిల్లల కథలు, వ్యక్తిత్వ వికాసం, జీవిత చరిత్రలు, రాజకీయం, ఆరోగ్యం, వంటలు ,లెర్న్ లాంగ్వేజ్, వంటి పుస్తకాలు ఉంటాయన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ పుస్తక ప్రదర్శనలో ప్రజాశక్తి ప్రచురణాలపై 25 శాతం, ఇతర పబ్లిషర్స్ పుస్తకాలపై 10 శాతం వరకు రాయితీ లభిస్తుందన్నారు. పుస్తక ప్రియులు విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వారు కోరారు

మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

దేశంలో మతోన్మాద, విచ్ఛిన్నకర వాదుల విధానాలను కార్మిక వర్గం విప్లవ చైతన్యంతో తిప్పి కొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పిలుపు నిచ్చారు. మంగళవారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో పార్టీ సభ్యులకు ఒక్క రోజు రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు. నగరంలోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ఈ శిక్షణా తరగతులను సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాద విచ్ఛిన్నకర విధానాలను అవలంభిస్తూ ప్రజల ఐక్యతను దెబ్బతీస్తుందన్నారు. సరళీకరణ ఆర్థిక విధానాలు వేగవంతం చేసి ప్రభుత్వ రంగ సంస్థలను, సహజ వనరులను, దేశ

మాట్లాడుతున్న మూలం రమేష్

సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతుందని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో కమ్యూనిస్టులు కార్మిక వర్గ దక్పథంతో ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు, సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు క్లాసులు బోధించారు. ప్రిన్సిపాల్‌గా సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగేశ్వరరావు వ్యవహరించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ మస్తాన్ బి, పి సూర్యనారాయణ పాల్గొన్నారు.

పోలీస్ శాఖకు వాహనాలు అందజేత

ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి దాతృత్వం

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లా పోలీసు శాఖకు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి 6 బొలెరో వాహనాలను ఎస్‌పి కార్యాలయంలో ఎస్‌పి సిహెచ్ విజయరావుకు స్వయంగా అందజేశారు. మంగళవారం ఎస్‌పి కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ వాహనాలను అందజేశారు. ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ రేయింబవళ్లు ప్రజలకు సేవలందిస్తున్న పోలీసు శాఖకు తనవంతు సహకారం అందిసు న్నాన న్నారు. అడిషనల్ ఎస్‌పి (అడ్మిన్), అడిషనల్ ఎస్‌పి (క్రైమ్స్), అడిషనల్ ఎస్‌పి (ఏఆర్) , జిల్లా పోలీసు అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

మహీధర్‌రెడ్డికి ఎస్‌పి అభినందనలు

ప్రజాశక్తి - కందుకూరు : జిల్లా పోలీసు శాఖకు 6 బొలేరో వాహనాలు బహుకరించిన ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డికి ఎస్‌పి విజయరావు, పోలీసు అధికారులు మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా

వాహనాలు అందసేసిన ఎంఎల్ఎకు అభినందనలు పోలీస్ అధికారులు

పోలీసు కార్యాలయంలో 6 బొలెరో వాహనాలను ఎస్‌పికి స్వయంగా అందించిన మహీధర్ రెడ్డి ప్రజలకు చేరువగా రేయింబవళ్ళు జిల్లా పోలీసులు చేస్తున్న సేవకు తనవంత సహకారం చేయుటకు అవకాశం ఇచ్చినందుకు ఎంయల్ఎ ధన్యవాదాలు తెలిపారు. జిల్లా పోలీసుయంత్రాంగం చేస్తున్న సేవలను గుర్తించినందుకు ఎస్‌పి ఎంఎల్ఎకు పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. అడిషనల్ అడ్మిన్ యస్.పి, అడిషనల్ క్రైమ్స్ యస్.పి, అడిషనల్ యస్.పి.(ఏఆర్) జిల్లా పోలీసు అధికారులు ఉన్నారు.

చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయాలి : టిడిపి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా బుధవారం కందుకూరుకు టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు వస్తున్న నేపథ్యంలో ఆయన పర్యటనను విజయవంతం చేయాలని నియోజకవర్గ పార్టీ పరిశీలకురాలు కె కుసుమకుమారి కోరారు. మండల కేంద్రమైన వలేటివారిపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. పార్టీ బాధ్యులు మాదాల లక్ష్మీనరశింహం, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు దివి సౌభాగ్య మాట్లాడారు. మండల ప్రధాన కార్యదర్శి గురిజాల బెంజిమెన్ పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటించే ప్రాంతాల్లో పరిశీలన

ప్రజాశక్తి -కందుకూరు : ఈ నెల 28న కందుకూరులో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఆయన బస చేసే అలా వారి కల్యాణ మండపం, రోడ్ షో జరిగే ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ఏర్పాట్లపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, రేపల్లె ఎంఎల్ఏ అనగాని సత్యప్రసాద్, మాజీ ఎంఎల్ఏలు బిసి జనార్దన్ రెడ్డి, ఉగ్రనరసింహారెడ్డి, ఎంఎల్‌సి మంతెన సత్యనారాయణ రాజు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శులు, దివి శివరాం, దామచర్ల సత్య, నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమ కుమారి, రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి సమీక్షి చేశారు.

బొట్టుబెట్టి ఆహ్వానం..

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రోడ్ షోను జయప్రదం చేయాలని కోరుతూ పట్టణంలోని పలు ప్రాంతాల్లో మహిళలకు తెలుగు మహిళలు బొట్టు పెట్టి ఆహ్వానం పలుకుతున్నారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా సైన్యం నియోజకవర్గ పార్టీ పరిశీలకురాలు కె.కుసుమ కుమారి, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు దివి సౌభాగ్య, పార్లమెంట్ మహిళా కమిటీ అధికార ప్రతినిధి బత్తిన ఆదెమ్మ, పట్టణ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు

విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి -కందుకూరు : స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కందుకూరులో జరిగిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో శ్రీ సంస్కృతి పాఠశాల విద్యార్థిని పివి దీపిక ఎంపికైనట్లు కోచ్ ఎస్‌కె అబ్దుల్ సలాం తెలిపారు. ఈ నెల 28,29, 30 తేదీల్లో కర్నూలు జిల్లా ఆళ్లగడ్డలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పివి దీపిక ఎంపికైనట్లు జిల్లా తైక్వాంటో కార్యదర్శి ఎస్‌కె అబ్దుల్ సలాం తెలిపారు. పాఠశాల ఛైర్మన్ కొంకా చంద్రశేఖర్ మాట్లాడారు. ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన 'తూమాటి'

ప్రజాశక్తి -కందుకూరు : ఎపి పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాతమూర్తి ఆదిమూలపు థెరిసమ్మ మృతిచెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో సురేష్ కుటుంబాన్ని పరామర్శించడానికి యర్రగొండపాలెం వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఎంఎల్‌సి తూమాటి మాధవరావు మర్యాదపూర్వకంగా కలిశారు. సిఎంతో కలిసి ఆయన మంత్రి ఆదిమూలపు సురేష్‌ని పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

'అమ్మ' కవితకు పురస్కారం

ప్రజాశక్తి -కందుకూరు : మంచుపొగ కవి ఉమ్మడిశెట్టి.నాగేశ్వరరావు అమ్మ కవితకు పురస్కారం లభించింది. వురిమిళ్ల ఫౌండేషన్ ఖమ్మం వారు నిర్వహించిన వురిమిళ్ల పద్మజా స్మారక జాతీయ స్థాయి 2022 కవితా పోటీల్లో ప్రోత్సాహక బహుమతి ఉమ్మడిశెట్టి.నాగేశ్వరరావుకు లభించింది. ఈ సందర్భంగా జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్, సెక్రటరీ చనమాల కోటేశ్వరరావు ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగేశ్వరరావు సమాజ హితమైన కవిత్వం రాయాలని అభిలషించారు. మరిన్ని పురస్కారాలు పొందాలని కోరారు. వురిమిళ్ల వ్యవస్థాపకులు సునంద చేతుల మీద ఉమ్మడిశెట్టి.నాగేశ్వరరావును సన్మానించారు. పురస్కారం ప్రదానం చేశారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : అధిక ధరలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయాధికారి గీతాకుమారి హెచ్చరించారు. మంగళవారం ఆమె మండలంలోని నరుకూరలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణాలలో ఎరువుల నిల్వలు, అమ్మకాలు, స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలను పరిశీలించారు.

పింఛన్ల రద్దు ఆపండి..

20 వేల మందికి అన్యాయం చేస్తారా..? - కలెక్టర్‌కు టిడిపి నేతల విజ్ఞప్తి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : జిల్లాలో వేలాది పింఛన్లు రద్దు చేయడంతో పేదలకు అన్యాయం చేస్తున్నారని, ఆ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని తెలుగుదేశం పార్టీ నేతలు కలెక్టర్ చక్రధర్‌బాబును కోరారు. మంగళవారం ఉదయం బంగ్లాలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అబ్దుల్ అజీజ్‌తో కలిసి టిడిపి బృందం కలెక్టర్‌ను కలిశారు. అనంతరం సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ .ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 20 వేలకు పైగా పింఛన్లు రద్దు చేస్తున్నట్లు అధికారులు పేదలకు నోటీసులు ఇచ్చారన్నారు. పేదోళ్లకు మూడెకరాల మాగాణి ఉందని, పదెకరాల మెట్ట ఉందని, 300 యూనిట్లకు పైగా కరెంట్ వాడారని పింఛన్లకు ఎసరుపెట్టారన్నారు. నోటీసులు అందుకున్న వారికి జనవరి 1న పింఛన్లు అందిస్తామని డిఆర్‌డిఎ పీడీ చెబుతున్నారని, కలెక్టర్ మాత్రం రెండు రోజుల్లో విచారణ పూర్తి చేసి నోటీసుల్లోని సమాచారం కరెక్ట్ అయితే పింఛన్లు ఆపేస్తామంటున్నారని తెలిపారు. 20 వేల మందికి సంబంధించి రెండు రోజుల్లో సక్రమమైన విచారణ జరుగుతుందని మాకు నమ్మకం లేదని విమర్శించారు. ప్రభుత్వం పింఛన్లే తీసేస్తోంది. తరువాత .అమ్మఒడి, వాహనమిత్ర, చేదోడు, విద్యాదీవెన వంటి పథకాలను కూడా ఆపేయబోతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా దివాళా తీయడంతోనే ఇలాంటి కుట్రలకు పాల్పడి పేదలకు పథకాలు నిలిపేయబోతున్నారని ప్రభుత్వం పక్కా కుట్రలో భాగమేనన్నారు. పేదలకు అండగా తెలుగుదేశం పార్టీ నిలబడి, అర్హులకు రద్దయితే సచివాలయం స్థాయి నుంచి కలెక్టరేట్ వరకు అందరినీ నిలదీస్తామని హెచ్చరించారు. కలెక్టర్‌ను కలిసిన వారితో పాటు కోవూరు నియోజకవర్గ ఇన్చార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, ఊరందూరు సురేంద్ర బాబు, రాజా నాయుడు, పెంచల్ నాయుడు, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, అస్లాం, సత్తార్, గోడ పద్మ పాల్గొన్నారు.

అవగాహనతోనే కేన్సర్ నివారణ

'మెడికవర్' కేన్సర్ ఇనిస్టిట్యూట్ వైద్యులు

ప్రజాశక్తి-నెల్లూరు : కేన్సర్ పట్ల పూర్తి స్థాయిలో అవగాహన లేక పోవడం కారణంగానే అనేక మంది ఆ వ్యాధి భారిన పడుతున్నారని మెడికవర్ కేన్సర్ ఇనిస్టిట్యూట్ వైద్యులు తెలిపారు. మంగళవారం నగరంలోని మెడికవర్ ఆస్పత్రిలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ప్రముఖ సర్జికల్ ఆంకాలజీ నిపుణులు డాక్టర్ ముత్తు, డాక్టర్ అవి నాష్ మాట్లాడారు. క్యాన్సర్ వ్యాధిని ముందుగానే గుర్తించే అధునాతన పరికరాలు మెడికవర్ కేన్సర్ ఇనిస్టిట్యూట్‌లో ఉన్నాయన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకొని చికిత్సలు పొందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించే ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పూర్తి ఉచితంగా కేన్సర్ చికిత్సలు చేయించుకోవచ్చన్నారు. ప్రపంచ స్థాయి నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్న మెడికవర్ హాస్పిటల్, మెడికవర్ కేన్సర్ ఇనిస్టిట్యూట్ స్థాపించిన 15 నెలల్లోనే 300 పైచిలుకు సర్జరీలు విజయవంతంగా పూర్తి చేసి రికార్డు నెలకొల్పామన్నారు. ప్రస్తుత రోజుల్లో తొలి దశలోనే కేన్సర్‌ను గురిస్తే సర్జరీ చేసి ప్రాణాలు కాపాడవచ్చన్నారు. సర్జరీ అనంతరం రేడియేషన్ ఇచ్చి పూర్తిగా కేన్సర్ కణాలను నిర్వీర్యం చేయవచ్చన్నారు. సరైన జీవనశైలి లేకపోవడం, పొగాకు లేదా మద్యం వంటి దురలవాట్లు ఉండడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు అధికమన్నారు. మహిళల్లో మెడ, రొమ్ము , గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లు , పురుషులలో ఊపిరితిత్తులు, జీర్ణాశయ, ఓరల్ కేన్సర్లు వస్తున్నాయన్నారు. తొలి దశలోనే కేన్సర్‌ను గుర్తిస్తే సర్జరీ చేసి ప్రాణాలు కాపాడటమే కాకుండా రోగికి పూర్తిగా కొత్త జీవితాన్ని ఇయ్యవచ్చన్నారు. ప్రముఖ సర్జికల్ ఆంకాలజీ నిపుణులు డాక్టర్ ముత్తు మరియు డాక్టర్ అవినాష్, లతోపాటు సెంటర్ హెడ్ డాక్టర్ గణేష్ హాస్పిటల్ సిబ్బంది , పిఆర్‌ఒ చందు వర్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైద్యులు

తైక్వాండో పోటీలకు

'ఆక్స్‌ఫర్డ్' విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి -కందుకూరు : స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలకు కందుకూరు బిఆర్ ఆక్స్‌ఫర్డ్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల కందుకూరు ఆక్స్‌ఫర్డ్ స్పోర్ట్స్ క్యాంపస్‌లో జరిగిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో కందుకూరు బిఆర్ ఆక్స్‌ఫర్డ్ స్కూల్ విద్యార్థులు అండర్-17,14 విభాగాల్లో ఎంపికయ్యారని పాఠశాల ఛైర్మన్ ఉన్నం భాస్కరరావు తెలిపారు. అండర్-14 విభాగంలో ఎస్.కె మిన్హాజ్, గోనుగుంట మోజెస్ మనోహర్, సిహెచ్ శ్రావ్య, అండర్-17 విభాగంలో వైభాస్కర్ ,గోనుగుంట వరుణ్ చౌదరి, అక్షర ఎంపికయ్యారు. వీరు ఉమ్మడి కర్నూలు జిల్లా ఆళ్లగడ్డలో ఈనెల 28, 29, 30న జరిగే రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొంటారని జిల్లా తైక్వాండో కార్యదర్శి ఎస్కే అబ్దుల్ సలాం తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఉద్దేశించి విద్యాసంస్థల ఛైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడారు. నిర్విరామ కృషితో దేనినైనా సాధించవచ్చునని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ బాలభాస్కర్ మాట్లాడారు. కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, కళాశాల డైరెక్టర్ బి నరేంద్ర ,ప్రిన్సిపాల్స్ మల్లికార్జున, ప్రైమరీ ఇన్చార్జి సునీత పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన సుధాకర్

ప్రజాశక్తి -కందుకూరు : టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌ని యోధ డయాగ్నస్టిక్స్ అధినేత కంచర్ల సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని లోకేష్ నివాసంలో కలిశారు.

ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ మండలం కొత్త వెల్లంటి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 38 ట్యాబ్ లను పంపిణీ చేశారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, కొత్త వెల్లంటి సర్పంచ్ లక్ష్మమ్మ, పాత వెల్లంటి సర్పంచ్ పాదర్తి రాధమ్మ, వెల్లంటి ఎంపీటీసీ సభ్యురాలు జి దేవసేనమ్మ, వైయస్సార్ సిపి నాయకులు చెవిరెడ్డి పరంధామిరెడ్డి, సిపిఎం నాయకులు మాజీ ఎంపీటీసీ పూడిపర్తి జనార్ధన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

తోటపల్లిగూడూరు : ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి ముఖ్యమం త్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారనివ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం ఆయన తోటపల్లిగూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో విద్యార్థులకు డిజి టల్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీ ర్ రెడ్డి, కన్వీనర్ ఉప్పల శం కరయ్య గౌడ్, ఎంపీపీ స్వర్ణ లత, జెడ్పిటీసి శేషమ్మ, ఏ ఎంసి డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, స్పెషల్ ఆఫీ సర్ చేజర్ల శ్రీనివాసులు, ఎంపిడిఒ హేమలత, తహశీల్దార్ హమీద్, ఎంఇఒ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు : పేదలకు అత్యాధునిక వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా "పట్టణ ఆరోగ్య కేంద్రాల" నిర్మాణం జరుగుతోందని రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం స్థానిక 30వ డివిజను బుజబుజ నెల్లూరు, వల్లూరమ్మ కాలనీలో నూతనంగా నగర పాలక సంస్థ నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని మేయర్ పి.స్రవంతి, కమిషనర్ హరితలతో కలిసి ప్రారంభించారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కార్పొరేటర్లు కూకటి ప్రసాద్, సత్తార్ బాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ కూకటి హరిబాబు యాదవ్, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయ కార్యదర్శులు విధుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ క్రమశిక్షణగా మెలగాలని కమిషనర్ హరిత సూచించారు. స్థానిక 20/3 అరవింద్ నగర్ వార్డు సచివాలయాన్ని కమిషనర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. వివిధ కారణాలతో వైఎస్సార్ పెన్షన్ కానుక రద్దు కాబడిన లబ్ధిదారుల వివరాలను సమగ్రంగా విచారించాలని కమిషనర్ ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో నిర్మించే భవనాల ప్లాన్లను నిబంధనల మేరకే రూపొందించాలని లైసెన్సెడ్ టెక్నికల్ పర్సన్స్ (ఎల్.టి.పి)లను కమిషనర్ హరిత ఆదేశించారు. కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయంలో వివిధ అంశాలపై ఎల్.టి.పి ల సలహాలు, అభ్యంతరాలు తెలిపేందుకు సమావేశాన్ని నిర్వహించారు.

అర్హుల పింఛన్లు కొనసాగిస్తాం..

ప్రజాశక్తి-నెల్లూరు : పింఛన్ల తొలగింపుపై అపోహలు వద్దని, అర్హులందరికీ పింఛన్లు కొనసాగిస్తామని వైసిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ తెలిపారు. మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో కార్పొరేటర్లు, పెన్షన్ సంబధిత విభాగ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వారు మాట్లాడారు. అర్హు లందరూ ఆందోళనచెందవద్దన్నారు. కార్పొరేటర్లు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక వనంతోపు సెంటర్, జనహిత వాత్సల్య చిన్నారుల, వద్దులు ఆశ్రమం నందు 80 మంది బాల బాలికలకు మాధవసేవయే మాధవ సేవ టీం సభ్యులు సహకారంతో కొత్త బట్టలు పంపిణీ చేశారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ హాజరైయ్యారు. జనహిత వాత్సల్య చైర్మన్ రామదండు , ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావు, కోలా. రవి ఆర్. విశ్వనాథం పాల్గొన్నారు.

మాస్క్ తప్పనిసరి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామి ఆలయానికి వచ్చే భక్తులందరూ విధిగా మాస్కులు ధరించి రావాలని ఆలయ సహాయ కమిషనర్ కెబి శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. కరోనా దృష్ట్యా ముందస్తు జాగ్రత్తగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. రానున్న శనివారం నుంచి ఆలయానికి వచ్చేవారందరూ మాస్కుతోనే రావాలని విజ్ఞప్తి చేశారు

చెత్త తొలగింపు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మండలంలోని పోలినేనిపాలెం ఎస్సీకాలనీలో పదో వార్డు స్వతంత్ర సభ్యులు ఎండ్లూరి ఆంజనేయులు తన సొంత నిధులతో మంగళవారం చెత్తను శుభ్రం చేయించారు. కాలనీలో రోడ్డుపైకి వచ్చిన చిల్లచెట్లను ప్రొక్లయినర్‌తో తొలగించారు. రోడ్డుపై ఉన్న చెత్తాచెదారాలను తీసివేయించారు. మురుగునీరు నిల్వ ఉండేందుకు అవసరమైన ఇంకుడు గుంటలను తీశారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎదురుగా ఉన్న చెత్తను శుభ్రపరిచారు. కాలనీలో ఇళ్ల మధ్య చెత్తాచెదారం, చిల్లచెట్లు ఉండటంతో ఇబ్బందిగా ఉందన్న విషయాన్ని కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన వెంటనే పనులు చేయడంతో ఆంజనేయులును అభినందించారు.

తపాలా కార్యాలయం తరలింపుపై అభ్యంతరం

తోటపల్లిగూడూరు : వందేళ్ల చరిత్ర గలిగిన పోస్టాఫీసు తరలింపు ప్రయత్నాలపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్ర గ్రామమైన తోటపల్లిగూడూరులో వందేళ్లకుపై బడి వున్న సబ్ పోస్టాఫీసును గ్రామంలో నుంచి తరలించేందుకు రంగం సిద్ధమైంది. దీనిపై గ్రామస్తులు అభ్యంతరం చెబుతున్నారు.

సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

ప్రజాశక్తి-కొడవలూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని, ప్రజల వద్ద నుంచి విశేష ఆదరణ లభిస్తోందని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన నగర పంచాయతీలోని మూడు, నాలుగు వార్డులలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా ఆయా ఇళ్లలో చేకూరిన లబ్ధికి సంబంధించిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 44 సచివాలయాల్లో 47,843 ఇళ్లలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించడం జరిగిందన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు తమకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.కార్యక్రమంలో వవ్వేరు కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ సూరా శ్రీనివాసులు రెడ్డి, వైస్‌చైర్మన్ మేల్ల సుబ్బ, మూడో వార్డు కౌన్సిలర్ అండే ప్రత్యూష, ఎంపీడీవో నరసింహారావు, తహశీల్దార్ ప్రమీల, పీరి చలపతిరావు, చలపతి, జయరామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం మార్చండి

ప్రజాశక్తి-కొడవలూరు: శిథిలావస్థ భవనంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని వెంటనే స్థానిక ఇరిగేషన్ అతిథిగృహ భవనంలోనికి మార్పు చేయాలని కావలి ఆర్‌డిఒ శీనానాయక్ ఆదేశించారు. కొడవలూరులోని ఇరిగేషన్ అతిథిగృహ భవనాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరిందని అందులో కొనసాగడం ప్రమాదకరమన్నారు. వెంటనే ఈ కార్యాలయాన్ని మరో భవనంలోనికి మార్చాలని, నిర్ణయించినట్లు తెలిపారు. ఆయన వెంట తహశీల్దార్ ఈ.రమాదేవి, డీటీ గుర్నం మల్లికార్జున, ఆర్‌ఐ చాణిక్య, విఆర్‌ఒలు జి. రఘురామయ్య, ఏడుకొండలు ఇరిగేషన్ సిబ్బంది ఉన్నారు.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పెన్షన్

ప్రజాశక్తి-బిట్రగుంట: సామాజిక పెన్షన్ల విషయంలో ఎటువంటి ఆందోళన చెందొద్దని అర్హత గల ప్రతి ఒక్కరికి పెన్షన్ అందుతుందని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు పేర్కొన్నారు. బోగోలు మండలం, జువ్వలదిన్నె, ముంగమూరు గ్రామ సచివాలయాలను మంగళవారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రామసభలు జరుగుతున్న వైనం పై సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంశక్తి సంఘాల పనితీరు గురించి విచారించినారు, సామాజిక పెన్షన్ల తనిఖీ గురించి విచారించి అర్హత గల ప్రతి ఒక్కరికీ పెన్షన్అందేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. నాడు- నేడు పనుల పరిశీలించామన్నారు. అనుకున్న సమయానికి పనులను పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక వేసుకోవాలని, ముంగమూరు గ్రామ సచివాలయం నూతన బిల్డింగ్ పనులు తక్షణం మొదలు పెట్టాలని ఆదేశించామన్నారు.కార్యక్రమంలో కావలి ఆర్‌డిఒ శీనా నాయక్, డ్వామా పీడీ వెంకట్రావు, బోగోలు తహశీల్దార్ లక్ష్మీ నారాయణ, సర్పంచ్ రాయి సుప్రజ, ఉప సర్పంచ్ రాయి వినోద్ యాదవ్, విఆర్‌ఒ పార్థసారథి, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కలిగించడమే లక్ష్యం

ప్రజాశక్తి-బిట్రగుంట: మండలంలో యువతకు ఉపాధి కలిగించడమే ప్రభుత్వ లక్ష్యం పనిచేస్తుందని కావలి నియోజకవర్గ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బోగోలు మండలం, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులను కలెక్టర్ చక్రధర్ బాబు, కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పన అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో 9 ఫిషింగ్ హార్బర్లను నిర్మిస్తున్నారన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా గుర్తింపబడిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక స్కీము నుంచి అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేస్తుందని, ఇండస్ట్రియల్ పరంగా కావలి నియోజకవర్గంలో రామాయపట్నం, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు జాతీయ రహదారికి దగ్గరగా ఉండటం సరుకు రవాణాకు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. యువతకు ఉపాధి కల్పన, గ్రామాల అభివృద్ధికి ఎంతగానోఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కావలి ఆర్‌డిఒ శీనా నాయక్, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఒ గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ముఖ్య కార్యనిర్వాణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, ఆత్మకూరు మండలం స్పెషల్ ఆఫీసర్ బి.చిరంజీవి మండలంలోని పలు చోట్ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మంగళవారం ఆయన మండలంలో సుడిగాలి పర్యటన గావించారు. ఈ సందర్భంగా మండలంలో ఇటీవలే తుపాను కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలలో కేటాయించిన ఎఫ్‌డిఆర్ పనులను పరిశీలించారు , బోయిల చిరువెళ్ల లో సచివాలయంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ నిర్మితమవుతున్న సచివాలయం బిల్డింగ్‌స్‌ను పరిశీలించారు. తదుపరి పటణంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల హైస్కూల్‌ను తనిఖీ చేశారు. అటెండెన్స్, లీవులను పరిశీలిం చారు. అక్కడి ప్రధానోపాధ్యాయులు తరచూ సెలవులు పెట్టడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎంపిడిఒ సి. శ్రీనివాసులు, విద్యాశాఖ అధికారి షేక్ నజీర్ బాషా పాల్గొన్నారు.

పోలేరమ్మ ఉత్సవానికి చాటింపు

ప్రజాశక్తి-అల్లూరు: అల్లూరుపేటలో వెలసియున్న శ్రీ పోలేరమ్మ ఉత్సవానికి మంగళవారం ఊరు పెద్దల సమక్షంలో 2వ చాటింపును వేశారు. అల్లూరు మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆచారాల నడుమ సాంప్రదాయ బద్దంగా గంగమ్మ, కలుగోళమ్మ, పోలేరమ్మలకు వచ్చే ఏడాది జనవరి 3వ తేదీ ఉత్సవాలు నిర్వహించేందుకు ఊరు పెద్దలు నిర్ణయించారు. ఈ మేరకు భక్తులను అలరించేందుకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు అమ్మవారిని దర్శించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు. ఒకేసారి ఊరేగింపు చేసి కొలువుతీరిన వారి ఆలయాలకు భాజా భజంత్రీలతో సాగనంపుతారు.

సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి: మెల్లంపూడి మల్లికార్జునకు సిఎం సహాయ నిధి చెక్కును ఎంఎల్ఎ చంద్రశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక వైసిపి క్యాంప్ కార్యాలయంలో ఎంఎల్ఎ మేకపాటి చంద్ర శేఖర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోనికొండాపురం మండలం ఇస్కపాలెంకు చెందిన మెల్లంపూడి మల్లికార్జున కు సిఎం సహాయ నిధి రూ.80వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో సిఎం సహాయనిధి కొరియర్ ప్రతి ఒక్కరికీ నగదు అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అర్హులు తమ కార్యాలయంకు చేరుకొని సిఎం సహా నిధిని పొందాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చిమ్మిలి రాజేంద్రప్రసాద్, నాయకులు కోనేటి అంకబాబు, దామ వరదయ్య, చిమ్మిలి కుమార్ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-బిట్రగుంట: కావలి నియోజకవర్గంలో 29తేదీన టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి పార్టీ బోగోలు మండల ఎస్‌టి సెల్ అధ్యక్షుడు ఆవుల సురేష్ పేర్కొన్నారు. మాజీ మంత్రి తాళ్లపాక రమేష్, పమిడి రవికుమార్ చౌదరి, మంగళవారం ఆవుల సురేష్ ఇంటికెళ్లి తెలుగుదేశం పార్టీ మండల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోగోలు మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు కావలిలో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సమావేశాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ మలేపాటి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి లెల్లపల్లి సుధీర్ బాబు, మాజీ యువత కార్యదర్శి అశోక్ నాయుడు, సీనియర్ నాయకులు పిలిప్ కుమార్, కరాటే రవిగన్, తదితరులు పాల్గొన్నారు.

విజేత 'సుష్మి'కి అభినందన

ప్రజాశక్తి-కలిగిరి : జాతీయ క్రీడాకారిణి సుష్మి క్రీడా నైపుణ్యం యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకం కావాలని ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.మంగళవారం కలిగిరిలోని పాఠశాలలో సుష్మి కి ఎమ్మెల్యే మేకపాటి ప్రత్యేక అభినందనలు తెలియజేసి శాలువాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్రీడాకారులకు మరింతగా ప్రోత్సాహం ఇస్తామన్నారు.కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు పాలూరు మాల్యాద్రి రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, పలువురు ప్రముఖులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గృహ సారధులదే కీలక బాధ్యత

ప్రజాశక్తి-సీతారామపురం

రానున్న 2024 ఎన్నికల్లో వైసిపి గెలుపునకు పార్టీ నియమిస్తున్న గృహ సారధులే కీలక బాధ్యత వహిస్తారని ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండలంలోని పార్టీ కార్యకర్తలు వాలంటీర్లతో సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో వాలంటీర్ల పాత్ర కీలకమని అవినీతి లేని పారదర్శక పాలన వైసిపి ప్రభుత్వంలో చూడవచ్చన్నారు.పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో వాలంటీర్ల కషి ఎనలేనిదని అదేవిధంగా ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధిని చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతత్వంలోని వైసిపి ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు. ప్రతి 50 కుటుంబాలను క్లస్టర్‌గా తీసుకొని ఆ క్లస్టర్‌కు ఇద్దరు పార్టీకి చెందిన బలమైన కార్యకర్తలను పార్టీ గృహసారధులుగా తీసుకుని, ప్రతి సచివాలయం కు ముగ్గురు పార్టీ కన్వీనర్లను నియమించాలన్నారు. ప్రతి గహ సారథులలో ఓ మహిళ, ఓ పురుషుడు అదేవిధంగా సచివాలయం కన్వీనర్‌కు రాజకీయ అవగాహన ఉన్న ముగ్గురుని ఎంపిక చేసి కులాల సమీకరణాల వారీగా అందరికీ న్యాయం జరిగేలా ఎంపిక చేస్తూ ఆ ముగ్గురిలో ఒక మహిళ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ముందుగా కన్వీనర్ల ఎంపిక ప్రక్రియ పూర్తయిన తర్వాత గ్రామ సారథుల ఎంపిక ఉంటుందని వీరందరూ ఆయా క్లస్టర్ పరిధిలో నివాసం ఉంటున్నవారై ఉండాలన్నారు. గహసారథులు నెలకు రెండుసార్లు ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సాధక బాధకాలను తెలుసుకొని సమస్యలను వెంటనే పార్టీ దష్టికి తీసుకువచ్చి పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. అదేవిధంగా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తతంగా తీసుకుపోవాలన్నారు.గహ సారథులు, కన్వీనర్లకు పార్టీ నుంచి ఉచిత జీవిత బీమా ఉండడమే గాక పార్టీ విస్తత స్థాయి సమావేశాలకు వారు ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారన్నారు. గ్రామస్థాయిలోని బూత్ కమిటీ నుంచి పార్టీ బలోపేతానికి వీరందరూ కృషి చేయాలన్నారు.రాబోయే 2024 ఎన్నికలలో రాష్ట్రంలో, ఉదయగిరి నియోజకవర్గంలో వైసీపీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. అనంతరం మహనీయుల విగ్రహాల నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి, రమణారెడ్డి, సీతారామపురం, ఉదయగిరి మండల వైసీపీ కన్వీనర్లు చింతం రెడ్డి సుబ్బారెడ్డి, అక్కి భాస్కర్ రెడ్డి, కలివెల ఎలిషా కుమార్, పాణెం రమ ణయ్య, రామిశెట్టి తిరుపతయ్య, దుర్గయ్య, విజయమ్మ నూతన్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డి, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మేకపాటి

అధికార పార్టీపై తీవ్ర అసంతప్తి

ప్రజాశక్తి-అల్లూరు

అధికార పార్టీపై ప్రజల్లో తీవ్ర అసంతప్తి వ్యక్తమవుతుందని గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశమై పలు అంశాలపై వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈనెల 29వ తేదీన కావలికి విచ్చేస్తున్న నేపథ్యంలో కార్యకర్తలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర నియోజకవర్గానికి తొలిసారిగా మాజీ ముఖ్యమంత్రి విచ్చేస్తున్నారన్నారు. ఈ నియోజకవర్గంలో అధికార పార్టీ నేతలు గ్రావెల్ దందా, మట్టి మాఫియా, భూ కబ్జాలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఎస్‌సి, ఎస్‌టిలకు రావలసిన రాయితీలను దారి మళ్లించి మొక్కుబడిగా అమ్మఒడి అంటూ ఒకరో ఇద్దరికీ ఇచ్చి మోసం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రవిచంద్ర నాయకత్వంలో అందరు పనిచేయాలని కోరారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయదుంబి ది మోగించి అందరు కషి చేయాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బీద గిరిధర్, బండి శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచ్ అనురాధ, బుల్లా కష్టారెడ్డి, అంబటి రాజేంద్ర పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ పాశం

అన్యాక్రాంతమవుతున్న భూములను పేదలకు పంచాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

దుత్తలూరు మండలంలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను పేదలకు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగలి పుల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దుత్తలూరు మండల కార్యాలయం ఎదుట మండలంలోని పేదలందరికీ అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను పెత్తందారుల ఆక్రమణ నుంచి కాపాడి అర్హులైన పేదలందరికీ పెంచాలని ధర్నా కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగల పుల్లయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో చింతలగుంట సిజెఎఫ్ఎస్ భూములు పట్టలుమార్చారు. ఆ భూములకు హద్దులు చూపించి పేదలకు ఇవ్వాలని, నందిపాడులోని 150 ఎకరాలు గో టు పోరంబోకు భూమిని అర్హులైన పేదలకు పంచాలన్నారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిలో పేదలకు స్థలాలు ఇవ్వాలని, తురకపల్లి గ్రామంలో పెత్తందార్ల ఆక్రమణలోని ప్రభుత్వ మిగులు భూములను గ్రామంలోని భూమిలేని నిరుపేదలకు పంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దుత్తలూరు మండల కేంద్రంలో కట్ట పోరంబోకులో20 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఎస్‌టి కుటుంబాలు ముచ్చెరుకుల వారు గుడిసెలు ప్లాస్టిక్ పట్టలు కప్పుకొని జీవిస్తున్నారన్నారు. ఆస్థలాలకు పట్టాలివ్వాలని కోరారు. లేనిపక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టి భూముల్లో దిగి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. సాగు చేసుకోవడానికి పేదలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలోవ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుజ్జుల మల్లికార్జున్, అధ్యక్షుడు అధ్యక్షుడు నేలటూరి సింహాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లచ్చయ్య, రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామాల్లోని పేదలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్య.కా.స.జిల్లా కార్యదర్శి ఎం.పులయ్య

ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-ఉదయగిరి: విద్యామృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి ఎస్‌కె మస్తాన్ వలి ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండల స్థాయి శిక్షణ తరగతులను ఆయన నిర్వహించి మాట్లాడారు. ఆజాదిక అమత్ మహోత్సవ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం సమగ్ర శిక్షణను జులై 29 న ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ విద్యలో నూతన బోధనా విధానాల అభివద్ధి సాంకేతికతను ఉపయోగించుకొని ఉపాధ్యాయులు నూతన బోధన విధానాలను అభివద్ధి చేసుకోవాలని విద్యార్థులకు బోధిం చాలన్నారు. ఉపాధ్యాయులు ఏ విధంగా నూతన బోధన పద్ధతులకు సంబంధించిన వీడియోలు తయారుచేసి దీక్ష ఆప్ ఏ విధంగా అప్లోడ్ చేయాలి దానికి అవసరమైన సాంకేతిక శిక్షణ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఐఎస్ అలీమ్, రిసోర్స్ పర్సన్‌లు జి.సుబ్బారెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాసులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఇఒ ఎస్‌కె మస్తాన్ వలీ

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి: పట్టణంలోని వెంగళరావు నగర్‌లో శ్రీ పొట్టిశ్రీరాములు మున్సిపల్ హై స్కూల్లో8వ క్లాస్ స్టూడెంట్స్ 78 మంది విద్యార్థి, విద్యార్థినిలకు బైజూస్ క్లాస్స్, సిబిఎస్ఇ. సాంకేతిక పరమైన విద్యకు టాబ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మెన్ గోళ్ళ. అమరజ్యోతి, వైస్ చైర్మెన్ సయ్యద్ ఘనీబాషా, పాఠశాల హెడ్ మాస్టర్ ఏ.వి.సుబ్బారావు, ముఖ్య అతిథులు 18వ వార్డ్ వైసిపి ఇన్‌ఛార్జ్ షేక్. అబ్దుల్లా, 23వ వార్డ్ ఇన్‌ఛార్జ్ కనుపర్తి.రాజశేఖర్, తదితరులు పాల్గొని ట్యాబ్‌లు అందజేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ట్యాబ్‌లు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యాబుద్ధులు అలవర్చు కుంటూ శాస్త్ర సాంకేతికతను అందుకుంటూ ఉన్నత ప్రమాణాల విద్యను పొందుతూ దేశ ప్రగతికి దోహదపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం అందించిన అవకాశాన్ని అంది పుచ్చుకొని తెలుగు వారి ఘనతను చాటాలని కోరారు. ఆ దిశగా పయనించి ఉన్నత విద్యను అందించే ప్రక్రియను ప్రవేశ పెట్టిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రిదే అని కొనియాడారు.కార్యక్రమంలో స్కూల్ సీనియర్ అసిస్టెంట్, సయ్యద్. హయ్యుల్ హయ్యుమ్, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లు పంపిణీ చేసిన దృశ్యం

ప్రజాశక్తి-అల్లూరు: కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మంగళవారం ఓ ప్రయివేటు పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్క పేదవాడు చదువుకోవాలని దక్పథంతో ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనకు ధీటుగా ఆయన తనయుడు రెండడుగులు ముందుకేసి రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలియజేశారు. విద్యార్థులకు ఇచ్చే ఆస్తి ఏమైనా ఉందంటే అది కేవలం చదివేనంటూ ఆయన అన్నారు. కనిగిరి నియోజకవర్గ పరిశీలకులు మన్నెమాల సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ జగన్ మామయ్య అంటూ ఆప్యాయతగా గుర్తు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. అద్భుతంగా ఇంగ్లీషు మాట్లాడుతూ వారి ప్రతిభను కనపరిచారని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుపై శ్రద్ధ వహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంఇఒ నాగేశ్వరరావు మాట్లాడుతూ 8వ తరగతి చదువుతున్న సుమారు 479 మందికి ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను అలాగే టీచర్లకు 68 ట్యాబులు ఇచ్చినట్లు వివరించారు. మండలంలో నార్త్ మోపూరు, ఇస్కపల్లి, అల్లూరుపేట, పాఠశాలల్లోని విద్యార్థులకు అందించా మన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ చెంచయ్య, ఎంపిడిఒ శ్రీదేవి, ప్రత్యేక అధికారి మదుల, ఎంపీపీ కుమారి, దర్శి గుంట శశిరేఖ, వైసీపీ నాయకులు సామంతుల సురేష్ రెడ్డి, కోడూరు సాధక్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి: మండలంలోని తెల్లపాడు, సిద్ధన కొండూరు జెడ్‌పి హైస్కూళ్లలోని 8వ తరగతి చదువుతున్న పిల్లలందరికీ 350 ట్యాబులను శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ జెడ్‌పిటిసి పాలూరి మాల్యాద్రి రెడ్డి, మండల కన్వీనర్ కాటన్ రవీంద్రారెడ్డి, కలిగిరి సర్పంచ్ రాగి దివ్య, తహశీల్దార్ సురేష్, ఎంపీడీవో కళాధర్ రావు, బొల్లినేని వెంకట సత్యం, వెలగపాడు సర్పంచ్ వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కొరతపై వినతి

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలోని రైతులు ఎరువులు సక్రమంగా అందక ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని అగ్రికల్చర్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగల.పుల్లయ్య మాట్లా డుతూ మండలంలో సుమారు 20 ఏకరాలు పంట పండిస్తున్నా రన్నారు.దానికి 11వేల ఎకరాలు వరి సాగుచేస్తు న్నారన్నారు. వరి నాటి నెల రోజులు గడుస్తున్నా కొంత మంది ఇంకా వరి నాట్లు వేస్తున్నారన్నారు. ఇప్పటికీ రైతులకు సక్రమంగా ఎరువులు అందడం లేదన్నారు. మం డల అధి కారులు స్పందించి రైతులకు సక్ర మంగా ఎరువులు అందించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం అనంత సాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా, రైతు సంఘం నాయ కులు ఉప్పలపాడు మస్తాన్, రాటకొండ పెంచల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణలు

ప్రజాశక్తి-జలదంకి: వేములపాడులో భూ ఆక్రమణలు కొన్నాళ్ల క్రితం పేదలకు ఇచ్చిన సిజెఎఫ్ఎస్ భూములు హద్దులు తెలియక గందరగోళంలో లబ్ధిదారులు తహశీ ల్దార్‌కు వినతి పత్రం అంద జేశారు.కొందరు కావా లనే పెత్తం దారులు రాజకీయ అండ దండలతో మా భూములు లాక్కొన్నారు. గందరగోళం సష్టిస్తున్న పరిస్థితి మా పొలాలు మాకు చూపించాలని కోరారు.

కోడి పందెల స్థావరాలపై దాడి

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలోని రేవూరు పరిసర ప్రాంతాల్లో కోడిపందెల స్థావరాలపై దాడి చేసి పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ సంతోష్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు డిఎస్‌పి సూచనల మేరకు,సీఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తమ సిబ్బంది నిర్వహించిన దాడులలో మూడు కోళ్లు, రూ.14,600ల నగదు, ఐదు మోటార్ సైకిళ్లు, 11 మంది పందెంరాయళ్లను అదుపులోకి తీసుకు న్నట్లు పేర్కొన్నారు. మండలంలో పేకాట, కోడి పందెలపై గట్టి నిఘా ఏర్పా టు చేశామన్నారు. ఏదైనా సమాచారం ఉన్నా 9440700011కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

పోరంబోకు భూమిని కాపాడండి

ప్రజాశక్తి-సీతారామపురం: సీతారామపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్1లోని 438 ఎకరాల పశు వుల మేత పోరంబోకు భూమిలో 87 ఎకరాల భూమి కొందరు స్వాహా చేస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. ఈ భూ కుంభకోణంలో ఎంతటి వారున్న చర్యలు తీసుకొని గ్రామానికి చెందిన భూమిని కాపాడాలని ఉదయగిరి శాసన సభ్యుడు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిని మాజీ రామిశెట్టి తిరుపతయ్య కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన సర్వేనెంబర్1లోని 438 ఎకరాల మేత పోరంబోకు భూమిలో 47 ఎకరాలు తమపై రిజిస్టర్ అయి ఉంద న్నారు. మరో నలభై ఎకరాలు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఉన్నట్లు ఇటీవల కొందరు రెవెన్యూ సిబ్బందితో హద్దులు వేయించుకొని హల్ చల్ చేయడంతో గ్రామంలో అలజడి రేగిందన్నారు. పశువుల కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిని ఎలా అమ్మకాలు, కొనుగోలు చేస్తారని గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ క్రమంలో సహా గురైన భూమిని కాపాడి గ్రామానికి తిరిగి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై శాసనస భ్యులు మేకపాటి చంద్ర శేఖర్ రెడ్డి స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి, తప్పకుండా గ్రామానికి కేటాయించిన భూమిని గ్రామానికి చెందేలా చేస్తానన్నారు.

చంద్రబాబు సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కావలి: చంద్రబాబు సభను విజయవంతం చేయాలని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళ వారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పర్యటన వివరాలను పత్రిక విలేకరులకు తెలియజేశారు. తదుపరి జగన్ ప్రభుత్వంలో పేదోళ్లకు మూడెకరాల మాగాణి ఉందని, పదెకరాల మెట్ట ఉందని, 300 యూనిట్లకు పైగా కరెంట్ వాడారని పింఛన్లకు ఎసరుపెట్టారని మండిపడ్డారు. పక్కా ప్రణాళికతో పింఛన్లు రద్దు చేశారని, ఈరోజు పింఛన్లే పోతున్నాయని రేపుపేదప్రజలకు అమ్మఒడి, వాహనమిత్ర, చేదోడు, విద్యాదీవెన వంటి పథకాలను ఆపేయబోతున్నారని పేర్కొ న్నారు. మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ తుమ్మల పెంట రోడ్డుని బాగు చేయమని ఎన్నోసార్లు అధికారులకు చెప్పిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. మొన్నటికి మొన్న యాగం చేస్తే హైవేవరకు గ్రావెల్ ఎలా తోలారని వైసిపి నాయకులను ప్రశ్నించారు. అదేవిధంగా తుమ్మలపెంట రోడ్డుని పూర్తిస్థాయిలోఎందుకు బాగు చేయలేదో అర్థం కావడం లేదన్నారు. మత్స్యకారులు అంటే అంత చిన్న చూపు పనికిరాదని హితువు పలికారు. ఈనెల29న జరగబోయే చంద్రన్న పర్యటనను ప్రజలు దిగ్విజయం చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్రపార్టీపరిశీలకులు పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, మాజీ లీడ్ క్యాబ్ చైర్మన్ ఎరిక్షన్ బాబు, డాక్టర్ జెడ్.శివప్రసాద్, జెడ్‌పి మాజీ చైర్మన్ చెంచల బాబు యాదవ్, గుత్తికొండ కిషోర్ బాబు, తిరుమల నాయుడు, అమ్రుల్లా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఏళ్ల తరబడి నిరీక్షణకు తెర

ప్రజాశక్తి-కొడవలూరు: బుచ్చిరెడ్డిపాలెం నుంచి జొన్నవాడ మీదుగా నెల్లూరు ఆర్టీసీకి ఏళ్ల తరబడి బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికుల అవస్థలు ఎట్టకేలకు తీరాయి. వవ్వేరు కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ సురా శ్రీనివాసులురెడ్డి మంగళ వారం బుచ్చిరెడ్డిపాలెంలో ఆర్టీసీ బస్సును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెనుబల్లి ఎంపీటీసీ వినయ్ నారాయణ మాట్లా డుతూ ఎన్నో ఏళ్లగా ఆర్టీసీ బస్సు రాక పెనుబల్లి సాల్మన్ పురం తదితర గ్రామాల ప్రజలు అవస్థలు ఎదుర్కొం టున్నార న్నారు. మండల కమిటీ సమావేశంలో అధికారుల సమక్షంలో తీర్మానం చేసి ఆర్టీసీ అధికారులకు పంపడంతో వారు అధికారి కంగా మంగళవారం నుంచి బస్సు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నరసింహారావు, ఎంపీపీ శ్రీనివాసులు, జొన్నవాడ ప్రసాద్, ఉప ఎంపీపీ నాగిరెడ్డి కీర్తన, నాగిరెడ్డి ద్వారకనాథరెడ్డి పాల్గొన్నారు.

శ్రీ సూళ్ళూరుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
దావా నెంబరు : 94/2021
M/s. Comphor Shoes India Pvt Ltd.,
Rep by its Manager, Apache SEZ, Mambattu, Tada Manadal, Tirupati Dist. ... వాది
Vs
M/s. K.G.N. Traders
Rep by Sole Properietor, SD Shafi, ... ప్రతివాది
To
M/s. K.G.N. Traders
Rep by Sole Properietor, SD Shafi,
Ramakotaiah Nagar, Koturu (Vi), Nellore Rural & Mandal, SPSR Nellore Dist.
ఆక్షేపణ నోటీసు
ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా పై వాది మీ మీద దావా వేసి మీకు పలుమార్లు నోటీసులు పంపినను జారీ కానందున పై శ్రీ కోర్టు వారు మీకు నోటీసులను జారీ చేయమని కోరుతూ, మీ హాజరు నిమిత్తం వాయిదా తేదీ 03.01.2023న వేసియున్నారు. కావున మీరు ఆ రోజు ఉదయం10.30 గం॥లకు హాజరై మీకున్న ఆక్షేపణలను స్వయంగా గానీ, మీ ప్లీడరు ద్వారా గానీ తెలుపుకొనవచ్చును. లేనిచో మీకు పరోక్షముగా ఏమియూలేదని పై దావాలో కోర్టు వారు తీర్మానించెదరు.
P.D. BALARAJU, B.A., LL.B.,
Adcocate, Sullurpeta, Tiruapti District.

గౌరవ నీయులైన కమర్షియల్ కోర్టు నందు, చెన్నై
C.O.S.No.844 / 2022
M/s. **FUTURA TECHDYNAMICS PVT LTD.** Rep by its Account Manager,
ఇ.సతీష్ – వాది
Vs.
M/s.**కళ్యాణమస్తు షాపింగ్ మాల్**
యజమాని ద్వారా ప్రతినిధి
శ్రీ **యశ్వంత్ రెడ్డి పరవత రెడ్డి,**
– ప్రతివాది
To,
M/s. కళ్యాణమస్తు షాపింగ్ మాల్
యజమాని ద్వారా ప్రతినిధి
శ్రీ **యశ్వంత్ రెడ్డి పరవత రెడ్డి,**
సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్, నెం.23/4/7/1, లక్ష్మి ప్లాజా,
సెలబ్రేషన్స్ హెూటల్ ఎదురుగా,
మాగుంట లేఅవుట్, నెల్లూరు-524004,
ఆంధ్రప్రదేశ్.
దయచేసి ఎగువ వాది CPC యొక్క ఆర్డర్ XXXVII రూల్ 1 ప్రకారం 2022లోని పై **C.O.S. No.844** ని ప్రతివాదికి వ్యతిరేకంగా గౌరవనీయమైన వాణిజ్య న్యాయస్థానం, చెన్నై, ఎగ్మోర్‌లో దాఖలు చేసినట్లు గమనించండి. **తే10.11.2022**దిన గౌరవ నీయ న్యాయస్థానం పైన పేర్కొన్న ప్రతివాదికి పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు తీసుకోవడానికి అనుమతించింది. దయచేసి గమనించి **తే07.02.2023**ది న **ఉదయం 10:15 గం॥**లకి తమిళనాడులోని ఎగ్మోర్‌లో ని గౌరవనీయమైన వాణిజ్య న్యాయస్థానం, చెన్నైకి వ్యక్తిగతంగా లేదా తగిన సూచనల ద్వారా న్యాయవాది ద్వారా హాజరుకావాలి, విఫలమైతే మీరు లేనప్పుడు ఈ విషయం విని నిర్ణయం తీసుకోబడుతుంది.
డి.విజయ్ కృష్ణ
న్యాయవాది

ప్రకటన
యిందుమూలముగా యావన్మందికి తెలియ జేయునది ఏమనగా **చవల శ్రీధర్,** తండ్రి లేట్ **వెంకటేశ్వర్లు,** కావలి అను మా కక్షిదారుడు Nellore 3rd ADDL Junior Civil Judge Court లో O.S.No.1148/2019 నంబరున ఆస్తి పంపకం చేయమని కోరి, చవల వేణుగోపాల్ మరియు అతని వారసులుపై మా కక్షిదారుడు దావా దాఖలు చేసి, సదరు దావాలో యీ క్రింది షెడ్యూలు ఆస్తులను ఎవ్వరికి అమ్మటానికి ,కొనడానికి గాని హక్కులు లేవని కోరి I.A.No.859/2019 నంబరున పిటిషన్ దాఖలు చేసి యున్నారు. కావున యీ దావా పెండింగ్‌లో ఉన్నంతకాలం ఎలాంటి అన్యాక్రాంతములు జరిగినచో అవి చట్టరీత్యా చెల్లనేరవు, అని పత్రికా మూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.
Schedule Properties
Item No.1
S.P.S.R.Nellore Regestration District - Nellore Sub Regestration area Peddabazar, Three staredBuilding in Door No.343 in 10Ankanams site(ground floor consisting of one roomwhich is using for shop room for business purpose which is stands in the name of 'Srinivasa Pawn Brokers'and the 2nd floor is using for house purpose by the 1stDefendant is within the following boundaries. East: Pedda Bazar (main Road), South; Passage, West; Joint wall of the 1st Defendant and one Sudhakar, North: Joint wall of 1st defendant and one Narayana. With all easementary rights.
Item No.2;
S.P.S.R. Nellore Regestration District - Nellore Sub Regestration area - Kakarlavari Street, Door No.3/363, R.C.C. building is within the following boundaries. East : Joint wall of 1st defendant and D. Satyanarayana, South : Joint wall of 1st defendant and D. Satyanarayana, West : Joint wall of the 1st defendant and one Bojja Prabhavathi. North:Kakarlavari street. With all easementary rights.
ఇట్లు,
M.D.Zakir Hussain, M.A.,B.Ed.,B.L
Advocate & Notary
Kavali .524201